నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు
బుధవారం
21 జనవరి 2026 పేజీలు : 08



# ప్లాస్టిక్ నిషేధం కలేనా!















- ఆచరణకు నోచుకోని అధికారుల తీరు..
- పర్యావరణానికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదు
- మురుగు కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు
- అనారోగ్యం పాలవుతున్న పశువులు
- ఆచరణకు నోచుకోని ప్లాస్టిక్ కవర్ల నిషేధం

**ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. అని ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పడమే తప్ప, ఏ ఒక్కరూ ఆ దిశగా అడుగులు వేసింది లేదు. వేసినా నామమాత్రపు చర్యలు మాత్రమే. నెల్లూరు జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా.. ఎవరి చేతిలో చూసినా.. ప్లాస్టిక్ సంచులే దర్శనమిస్తాయి. దుకాణానికి వచ్చిన ప్రతి కొనుగోలుదారునికి ప్లాస్టిక్ సంచులు ఇచ్చి పంపుతున్నారు. దీంతో జిల్లాలో ప్లాస్టిక్ భూతం రోజు రోజుకు విస్తరించి పర్యావరణాన్ని కలుషితం చేస్తోంది.**

*నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :*

ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళిత పదార్థం. దీంతో అనేక వస్తువులు తయారు చేయవచ్చును. ఇవి అత్యంత అందంగాను, రంగురంగులతో వుండి అత్యంత చౌకగా ఉండటంతో, ప్లాస్టిక్ ప్రపంచవ్యాప్తంగా బాగా ప్రచారంలోకి వచ్చింది. దీంతో తయారు కాబడని వస్తువంటూ ఏది లేదు. స్వతహాగా ప్రాస్టిక్ విష పూరితం కాదు, ఆరోగ్యానికి హానికరం అంతకన్నా కాదు. కానీ, వాటి వ్యర్థ పదార్థాల వలన పర్యావరణానికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదు.

### ప్లాస్టిక్ అంటే ఏమిటి ?

ప్లాస్టిక్ అంటే పోలిమర్లు, మోనోమర్లు అనే పునరుక్తమయ్యే యూనిట్లని కలిగి ఉన్న పెద్ద అణువులు. ప్లాస్టిక్ సంచుల విషయంలో, పునరుక్తమయ్యే యూనిట్లు 'ఎథిలిన్'. పోలి ఎథిలిన్ ఏర్పడడానికి ఎథిలిన్ అణువులు బహురూపం చెందినపుడు, అవి పొడవైన కర్బన అణువుల చెయిన్లను ఏర్పరుస్తాయి. ఇందులో ప్రతి కార్బన్ రెండు హైడ్రోజన్ పరమాణువులతో బంధం ఏర్పరచుకుంటుంది.

### ప్లాస్టిక్ సంచులు వేటితో తయారవుతాయి ?

ప్లాస్టిక్ సంచులు మూడు రకాల మౌలిక పోలిమర్లలో ఏదైన ఒక దానితో తయారవుతాయి. పోలీ ఎథిలిన్- 1 : ఎక్కువ సాంద్రతగల పోలి ఎథిలిన్ (హెచ్‌డిపిఇ), 2-తక్కువ సాంద్రతగల పోలి ఎథిలిన్ (ఎల్‌డిపిఇ), 3-సరళంగా తక్కువ సాంద్రతగల పోలి ఎథిలిన్ (ఎల్‌ఎల్‌డిపిఇ). కిరాణా సంచులు సామాన్యంగా హెచ్‌డిపిఇతో, డ్రై క్లీనర్ నుండి ఇచ్చే సంచులు ఎల్‌డిపిఇ అయి ఉంటాయి. ఈ మెటీరియల్‌లో పెద్ద వ్యత్యాసం ఏమిటంటే, పోలిమర్ చెయన్ శాఖలుగా ఏర్పడే పరిమాణం. హెచ్‌డిపిఇ, ఎల్‌ఎల్‌డిపిఇ శాఖలు కాని చెయిన్లతో సరళంగా చెయన్లు ఉంటాయి, ఎల్‌డిపిఇలో శాఖలతో చెయిన్ల ఏర్పడతాయి.

-మిగతా 2లో

## మోసపు మాటలు చెప్పడం
# చంద్రబాబు నైజం

- మాజీ మంత్రి కాకాణి
- పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం
- పార్టీ సంస్థాగత కమిటిల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం



వివరాలు 2లో

## కనుమబావి వద్ద పెద్దపులి
# సంచారం

**భయాందోళనలో కొండ కింద పల్లెలు**



- గుర్తించిన ప్రయాణీకులు
- పల్లెల్లో దండోరా

*ఉదయగిరి, మేజర్‌న్యూస్ :*

ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్ రోడ్డు మార్గంలోని కనుమబావి పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచారం ప్రజలను భయాందోళనకు గురి చేస్తోంది. గత కొన్ని రోజులుగా ఘాట్ రోడ్డు, కోర్సుకొండ, దుర్గం, అన్నంపల్లి ఆటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తోంది. గతనెల 23న రాత్రి 7.30 గంటల సమయంలో ఉదయగిరి నుంచి స్వగ్రామమైన బిజ్జంపల్లికి వెళుతున్న నాయబ్ అనే వ్యక్తికి పెద్దపులి తారసపడింది. అప్పటి నుంచి పరిసర ఆటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. చివరిగా గతనెల 31వ తేదీ 6.45 గంటల సమయంలో కుర్రపల్లి-కృష్ణాపురం రహదారి మార్గంలో తారసపడింది. అప్పటి నుంచి కనిపించని పెద్దపులి తాజాగా సోమవారం రాత్రి 7 గంటల సమయంలో ఆటోలో ఉదయగిరి నుంచి స్వగ్రామాలైన చెర్లోపల్లి, వడ్డిపాళెంకు వెళుతున్న వారికి కనుమబావి వద్ద సేదతీరుతున్న పులిని చూసి భయబ్రాతుంలకు గురై అక్కడ నుంచి ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని స్వగ్రామాలకు వెళ్లారు. అనంతరం జిల్లా అటవీ శాఖాధికారి మహబూబా బాషాకు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఆయన స్థానిక రేంజ్ అధికారి బీఎస్‌కు మార రాజాకు తెలపడంతో అటవీ శాఖ సిబ్బందిని పంపి పులి సంచరించిన ప్రాంతంలో పాదముద్రలు సేకరించారు.

### గ్రామాల్లో దండోరా :

పెద్దపులి సంచరిస్తుండడంతో

మిగతా 2

# మోసపు మాటలు చెప్పడం చంద్రబాబు నైజం

- మాజీ మంత్రి కాకాణి
- పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం
- పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మోసపు మాటలు చెప్పడం, వ్యవస్థలను మేనేజ్ చేయడం సీఎం చంద్రబాబు నైజం. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా మంచిని చెడుగా, చెడును మంచిగా మసిపూసి మారేడుకాయ చేయడమే అతని తత్వమని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తిరుపతి పార్లమెంటు సభ్యుడు, నెల్లూరు జిల్లా పార్టీ టాస్క్‌ఫోర్స్ కమిటీల సభ్యుడు మద్దెల గురుమూర్తి, పార్లమెంటు పార్టీ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు అయ్యాయని, ప్రస్తుతం గ్రామాల స్థాయిలో ఏర్పాటు అవుతున్నట్లు, ఉత్సాహంగా పని చేసే వారిని ఎన్నుకోవాలని ఆయన కోరారు. పార్టీ కష్టకాలంలో జెండా మోసే వారందరికి భవిష్యత్తో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తగువైన గుర్తింపునిస్తారన్నారు. పాలక కూటమి నాయకులు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని, కనీసం ఫ్లెక్సీలు కడుతున్నా పోలీసుల ద్వారా కేసులు నమోదు చేయిస్తూ బెదిరింపు ధోరణిలో కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. వైఎస్సార్సీపీని చూసి చంద్రబాబు, లోకేష్‌లు భయపడిపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలు గతంలో జగన్ సీఎంగా అందించినవేనని, కేవలంపై అట్టలు మార్చి అంతా తమ సృష్టేనని చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం ఆయనకే చెల్లు అన్నారు. తమ పార్టీ పాలనలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేసి కొన్ని నిర్మిస్తున్న విషయం తాము ప్రచారం చేసుకోకపోయినా వాటిని చంద్రబాబు పాలనలో ప్రైవేటీకరణ చేస్తుండడంతో ప్రజలకు చంద్రబాబు నైజం బాగా అర్థమయిందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ దివంగత వైఎస్సార్ హయాంలో ప్రారంభమై వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాయలసీమ, నెల్లూరు జిల్లాలల రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా రూపొందించారని దానికి గండి కొడుతూ చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు లోపాయికారిగా ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం స్వయంగా శాసనసభలో ప్రకటించిన విషయానికి చంద్రబాబు సూటిగా సమాధానం చెప్పగలరా ? అని ప్రశ్నించారు. దీంతో రైతు ద్రోహిగా చంద్రబాబు చరిత్రలో మిగిలిపోతారని మండిపడ్డారు. తాము వందల కొద్ది కార్యకర్తలతో సోమశిల, కండలేరు డ్యామ్లు సందర్శించేందుకు వెళ్తుండగా పోలీసులతో తమను అడ్డుకున్నారని, అదే టీడీపీ నాయకులు ప్రాజెక్టును సందర్శించేందుకు బతిమిలాడి పిలిచినా.. పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ వెళ్లలేదని ఎద్దేవా చేశారు.



నెల్లూరు జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక, గ్రావెల్ దోపిడి తప్ప మరేం అభివృద్ధి కూటమి పాలనలోలేదన్నారు. వైఎస్సార్సీపీ నుంచి ధైర్యంలేని పలువురు పార్టీ మారి వెళ్లిపోయారని, ప్రస్తుతం నిఖార్సైన సైన్యం పార్టీలో ఉందని, జగనన్న మాకు ఇచ్చిన ఆస్తి ధైర్యమేనని, పాలక పార్టీ తప్పులను ఎత్తిచూపేందుకు ఎప్పుడు ముందుంటామన్నారు. 19 నెలలకే కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని కొన్ని ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని, దీంతో ప్రజలే తిరగబడే రోజు త్వరలోనే ఉందన్నారు. జమిలి ఎన్నికలైనా, సాధారణ ఎన్నికలైనా వస్తే నెల్లూరు జిల్లాలో 10 స్థానాలతో పాటు రెండు ఎంపీ స్థానాలు భారీ మెజార్టీతో కైవశం చేసుకోవడం తథ్యమని, తాను ఈ విషయం ఇప్పుడే జోస్యం చెబుతున్నానని పేర్కొన్నారు. సంగం, నెల్లూరు బ్యారేజీలు వైఎస్సార్సీపీ హయాంలో పూర్తి చేసి సంగం బ్యారేజీకి మేకపాటి గౌతం రెడ్డి పేరు పెడితే ఓర్వలేని కూటమి నాయకులు ఆ పేరు తొలగించడం దారుణమన్నారు. ప్రస్తుతం పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టినా, ఎంత వేధించినా ఆ వ్యక్తులను, అధికారులను మా డిజిటల్ బుక్ నమోదు చేస్తున్నట్లు వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మండలాలవారీగా సమావేశాలు నిర్వహించి పార్టీ కమిటీల ఏర్పాటు గురించి సూచనలు చేశారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, అల్లారెడ్డి ఆనందరెడ్డి, బిజివేముల పిచిరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, రమేష్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నందా ఓబులేసు, పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, పీర్ల పార్థసారధి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, అంబవరపు కిటిరెడ్డి, అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం కలేనా !

*(మొదటి పేజీ తరువాయి)*

**తీసుకువెళ్లే ప్లాస్టిక్ సంచులు వలన కలిగే సమస్యలు :**

ప్లాస్టిక్ సంచులని సరిగా పారవేయకపోతే, డ్రైనేజి సిస్టమ్‌లోకి వెళ్ళి వాటిని మూసి వేయడం వలన అశుభ్రమైన వాతావరణాన్ని కలుగజేసి, నీటి ద్వారా వచ్చే వ్యాధులను కలుగచేస్తాయి. పునర్వినియోగం/రంగుల ప్లాస్టిక్ సంచులు, భూమిలోకి స్రవించి మట్టిని, ఉప మట్టి నీటిని కలుషితం చేసే కొన్ని రసాయనాలను కలిగి ఉండవచ్చు. పునర్వినియోగం చేయడానికి ఉపయోగించే యూనిట్లు పర్యావరణ పరంగా పటిష్టమైనవి కాకపోతే, పునర్వినియోగం సమయంలో ఉత్పత్తి అయ్యే విషపూరిత ఆవిరి వలన పర్యావరణ సమస్యలు కలుగుతాయి. మిగిలిపోయిన ఆహారం కలిగిఉన్న లేదా ఇతర వ్యర్థ పదార్థాలతో కలిసిపోయి ఉన్న కొన్ని ప్లాస్టిక్ సంచులను జంతువులు తినడం వలన హానికరమైన ప్రభావాలు కలుగుతాయి. పాడవ్వని, చొచ్చుకు పోనీయని స్వభావంకల ప్లాస్టిక్ కారణంగా, మట్టిలో పారవేస్తే, భూగర్భ జల ఏక్విఫెర్లు నింపకుండా అడ్డుకోవచ్చు. అంతే కాకుండా, ప్లాస్టిక్ ఉత్పాదనల లక్షణాలని మెరుగు పరచడానికి, పాడయ్యే ప్రతి చర్యని నిరోధించడానికి సాధారణంగా ఎడిటివ్లను, ప్లాస్టిసైజర్లను, ఫిల్లర్లను, అగ్నిమాపకాలని, పిగ్మెంట్లని ఉపయోగిస్తారు. ఇవి ఆరోగ్యం మీద ప్రభావాన్ని కలిగి ఉంటాయి.

**కదలని మురుగు :**

నెల్లూరు నగరంలో ఏ వీధిలో చూసినా.. చెత్త కుప్పలు దర్శనమిస్తుంటాయి. వీటిలో అధిక శాతం కనిపించేవి ప్లాస్టిక్ సంచులే. చిన్న దుకాణాలు వద్ద నుంచి కూరగాయల మార్కెట్ వరకు ఎక్కడ చూసినా ఇవే కనిపిస్తాయి. విచ్చలవిడిగా ఉపయోగించి అవసరం తీరాక కాలువల్లో, రోడ్లపైన పడవేస్తుండటంతో అవి మురుగు కాలువల్లోకి చేరి మురుగు కదలనివ్వడం లేదు. రోడ్లపై ప్లాస్టిక్ కవర్లు



పడవేయడంలో పశువులు వాటిని తిని ఆనారోగ్యం పాలవుతున్నాయి.

**అమలు కావడం లేదు :**

ప్లాస్టిక్ కవర్ల నిషేదించడం జరిగిందంటూ అధికారులు చెబుతున్నారే గానీ.. అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. ప్రజలు టన్నుల కొద్ది ప్లాస్టిక్ సంచులు, కాగితాలు వినియోగిస్తుండటంతో పాటు తినే ప్రతి ఆహారం వాటితోనే ప్యాక్ చేసి ఇస్తుండటంతో మనిషి ఆరోగ్యానికి పెనుప్రమాదం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో జిల్లా ప్రజలు అసలు ప్లాస్టిక్ వినియోగం దెబ్బకు ఆరోగ్యం బాగా ఉంటుందో.. లేదోనని చర్చించుకుంటున్నారు.




**ప్లాస్టిక్ వలన ప్రకృతికి కలిగే ప్రత్యామ్నాయాలు**

ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా జనప నార లేదా క్లాత్ సంచులని వినియోగించడాన్ని జన రంజకం చేయాలి. ఆర్థికపరమైన ఇన్సెంటివ్‌లతో ప్రేరేపించాలి. అయినప్పటికీ, పేపరు సంచులు తయారీలో చెట్లని కొట్టి వాటిని ఉపయోగించడం జరుగుతుంది, కాబట్టి వాటి వినియోగాన్ని పరిమితం చేయాలి. ముఖ్యంగా బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులని మాత్రమే ఉపయోగించాలి. మరి బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్‌ని అభివృద్ధి చేయడానికి పరిశోధన జరుగుతుంది.

**వినియోగిస్తే కఠిన చర్యలు :**

ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అపరాధ రుసుం విధించాలి. నగర పరిధిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసే మొత్తం డివిజన్లోని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ సంచులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు సహకరించాలి.

## కనుమబావి వద్ద పెద్దపులి సంచారం

*(మొదటి పేజీ తరువాయి)*


ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం దుత్తలూరు డీఆర్వో మురళి తన సిబ్బందితో కొండకింద గ్రామాలైన బండగానిపల్లి, జీ.చెర్లోపల్లి, చెరువుపల్లి గ్రామాల్లో దండోరా వేయించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒంటరిగా అటవీ ప్రాంతానికి వెళ్లరాదని, రాత్రి సమయాల్లో బయట తిరగవద్దన్నారు. పశు, జీవాల పోషకులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉదయగిరి బండగానిపల్లి ఘాట్ రోడ్డుపై ఒంటరి ప్రయాణం చేయరాదని, నాలుగైదు వాహనాలు సమూహంగా వెళ్లాలని సూచించారు. పులి తారసపడితే సమాచారం అందించాలని సూచించారు.

## ట్రాఫిక్ నియంత్రణ విషయంలో రాజీ లేదు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం ఉదయం నుండి పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణపై స్థానిక సిఐ గంగాధర్ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో డీఎస్పీ వేణుగోపాల్ సూచనలతో ఆత్మకూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సిఐ తెలిపారు. పట్టణంలో నిర్దిష్టంగా కేటాయించిన ప్రదేశాలలోనే ఆటోలను, స్కూటర్లను ఇతర వాహనాలను నిలుపుదల చేయాలని, ప్రధాన వీధిలో రోడ్డుకు అడ్డంగా రోడ్డు మార్జిన్ దాటి వాహనాలు నిలపరాదని, అలా ఆదేశాలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా సిఐ తెలిపారు. ఆర్టీసీ డిపో నుండి సత్రం సెంటర్ వరకు తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. మున్సిపల్ బస్టాండ్ వద్ద ఆటో కార్మికులకు దీనిపై అవగాహన కల్పిస్తూ క్రమ పద్ధతిలో ఆటోలు ఉంచుకోవాలని సూచించారు. అలాగే ఆత్మకూరు పట్ల ప్రజలు కూడా వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపకుండా నిర్దేశించిన ప్రదేశాలలో ఉంచుకోవాలని పోలీసుల ఆదేశాలను అనుసరించాలని తెలిపారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే వారిపై కేసును నమోదు చేస్తామని గంగాధర్ తెలిపారు.

# పోస్టల్ శాఖలో యర్రబోలు విధులు అభినందనీయం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పంటపాలెం పోస్టల్ శాఖలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా 35 సంవత్సరాలు పనిచేసిన యర్రబోలు రామ్మోహన్ సేవలు అభినందనీయమని పంటపాలెం గ్రామస్తులు అన్నారు. మంగళవారం స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు అధ్యక్షతన యర్రబోలు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. యర్రబోలు ఆహ్వానం మేరకు కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, అధికార పార్టీ నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బ్రహ్మానందం, బీసీ నాయకులు తిన్నెల పూడి సిద్ధు, స్థానికులు మూగ బాలస్వామి, చెంగారెడ్డి, రేషన్ షాప్ డీలర్లు, పోస్టల్ శాఖ అధికారులు సుధీర్, మంజూష, గోవింద్ నాయక్, రవి, మల్లికార్జున్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కే.తిరుమల, కుటుంబ సభ్యులు సిహెచ్ మనోహర్ బాబు, తేజస్విని (విజయ శ్రీ బ్లడ్ సెంటర్ పొగతోట నెల్లూరు) దేవ మనశ్విని, గోహిత షణ్ముఖి, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం గురించి పోస్టల్ శాఖ అధికారులు మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతమైన పంటపాలెం కేంద్రంలో సమస్యలు లేకుండా విధులు పట్ల బాధ్యతగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన యర్రబోలు సేవలు అమోఘమన్నారు. సన్మానం కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు హాజరు కావడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ అధికారిగా ఆయన పని చేసిన తీరు చాలా బాగుందని పోస్టల్ శాఖ అధికారులు తెలియజేశారు. పోస్టల్ శాఖ ఉన్నతాధికారుల వద్ద ఆయన చాలా సమయస్ఫూర్తిగా నడుచుకునే వారని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ అలపాక శ్రీనివాసులు మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగి రామ్మోహన్ కోరిక మేరకు పంచాయతీలో పోస్టల్ శాఖ కార్యాలయం నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయిస్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల తెలుగుదేశం పార్టీ సమావేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల తెలుగుదేశం పార్టీ మంగళవారం స్థానిక ఎస్వీ కళ్యాణ మండపంలో మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి పట్టణ అధ్యక్షులు గురజాల గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ వనిపెంట హైమావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ గూడా నరసారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పార్టీలో చేరిన కొత్త నాయకులు పార్టీ బలోపేతం కోసం చేపట్టవలసిన విధి విధానాలను చర్చించడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు గురించి వివరాలను నేతలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ముఖ్యంగా ఈనెల 23వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా నిర్వహించాలని పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి చల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్నస్థానిక సంస్థలు ఎన్నికల లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలను కలుపుకొని పోయి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రతి పంచాయతీలో యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి. వింజమూర్‌లోని పార్టీ కార్యాలయం వద్దకు నేతలు రావాలని కోరారు. మహిళా మణులు పెద్ద సంఖ్యలో వింజమూరు పార్టీ కార్యాలయంలో జరిగే కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూడాలన్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకొని మధ్యాహ్నం ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని విరువూరు, మహమ్మదపురం గ్రామలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సాగులోని వరిపంట పొలాలను పరిశీలించారు.ప్రస్తుతం పంట చిరుపొట్ట దశలో ఉన్నందున ఎలుకల బెడద నివారణకు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా బ్రోమోడీయేట్ (ర్యాటల్)ని రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిదంగా ప్రస్తుతం సాగులోని వరి పంటలను పరిశీలించారు. రాత్రి సమయంలో చలి ఎక్కువగా ఉన్నందున వరి పంటలో కాండం తొలుచు పురుగు, ఆకుచుట్టు పురుగు ఉన్నట్లు గుర్తించారు. కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరాన్ ట్రానిలిప్రోల్ 60 మి.లీ ఎకరాకు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. ఆకుచుట్టు పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా ఎకరాకు లేదా కారఫ్ట్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవటం వలన పురుగు ఉధృతి నివారించుకోవచ్చన్నారు. అదేవిదంగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య చేసుకొని ప్రతి రైతు వ్యవసాయ భూమి కల్గిన రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ సహాయకులు దగ్గర నమోదు చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో ప్రతి వ్యవసాయ పథకంకు ఈ రైతు విశిష్ట నమోదు చాలా ముఖ్యం అని ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజ మోహన్‌రెడ్డి, విఏఏలు సురేంద్ర, రైతులు రవీంద్రరెడ్డి, పరుచు బోయిన శ్రీనివాసులు, మేకల వంశీ, కోడూరు శేషారెడ్డి, మునగాల శీనయ్య, మాలపాటి ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం కొమ్మిపాడు, చాగనం పంచాయతీల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హైమావతి మాట్లాడుతూ.. ముఖ్యంగా రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ పొందాలని తెలియజేశారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ చేసుకున్న వారికి మాత్రమే అన్నదాత సుఖీభవ నగదు జమ అవ్వడం జరుగుతుందిని ఇందుకోసం రైతులు మీ దగ్గరలో ఉన్న సచివాలయ /రైతు సేవకేంద్రం పరిధిలోని వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి మీ పాసుబుక్‌కు ఫోన్ నెంబర్ లింకు చేయించుకుని ఫోన్కు వచ్చేటువంటి ఓటీపీ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తప్పనిసరిగా ప్రతి రైతు మొబైల్‌ని తమ వెంట తీసుకెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని కొమిపాడు చాగణం పంచాయతీలో ఉన్నటువంటి రైతులకు అన్నదాత సుఖీభవ నగదు ఏ విధంగా జమ అవుతాయో రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి హైమావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యోగి వేమన జయంతి కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో కావలి రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయం ముందు యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు సాహిత్యం, సామాజిక జాగృతి, సాంస్కృతిక, వారసత్వాన్ని గౌరవించడానికి యోగి వేమన జయంతి జరుపుకుంటు న్నామని తెలిపారు. యోగి వేమన పద్యాలు మూఢనమ్మకాలు, సామాజిక అసమానతలపై పోరాడి ప్రజలను చైతన్యం చేశాయని, ప్రస్తుతం రోజుల్లో కూడా సందర్భం గా భావించా సాంస్కృతిక గౌరవం, తెలుగు భాషకు ఆలోచనకు గౌరవం చేస్తుందని యునెస్కో గుర్తింపు పొందిన వేమనను దేవునిగా పూజిస్తారని, వేమన పద్య పారాయణం, హాస్య రికార్డు సృష్టించిందని వారు తెలిపారు. యోగి వేమన పద్యాలు సామాజిక జాగృతి అసమానతలు మత దుర్వినియోగాలపై అవగాహన కల్పిస్తుందని యువతకు మార్గదర్శకం అందిస్తుందని ఇంతటి విశిష్టత కలిగిన ఈ రోజును ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 19న ప్రభుత్వ పండగ జరుపుకోవడం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జయ ప్రతాపరెడ్డి రెడ్డి సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షులు రోటరీ అధ్యక్షులు అంకినపల్లి రమేష్ రెడ్డి తెలుగు పండితులు పద్మావతి, గుణపాటి సురేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, హరినారపరెడ్డి, పూనూరు మాధవి, వాణి, సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి : వెటర్నరీ డాక్టర్ రాధిక



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన పశు ఆరోగ్యశిబిరాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ డాక్టర్ రాధిక అన్నారు. మంగళవారం ఆల్తుర్తిలోని పశు వైద్యశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనవరి 19 నుండి 31 వరకు గ్రామాల్లో జరగనున్న పశువైద్య శిబిరాలను పాడిరైతులు ఉపయోగించుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరాల్లో పెద్ద పశువులకు, గొర్రెలు, మేకలు, సన్నజీవాలకు, నట్టల నివారణ, బొబ్బర్ల టీకాలు వేస్తున్నామన్నారు. ఈ శిబిరంలో పశువులకు కృత్రిమ గర్భధారణ పరీక్షలు నిర్వహించారు. 120గేదెలకు, 33దూడలకు నట్టల నివారణ చేశారు. రైతులు ఈ పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వం అందించే పశు బీమా పథకాన్ని కూడాసద్వినియోగంచేసుకోవాలనుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో అందజేసే లింగనిర్ధారణ వీర్యాన్ని పశువులకు వేయించుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆల్తుర్తి వెటర్నరీ అసిస్టెంట్ నస్రినా, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంకు కృతజ్ఞతలు : సీపీఎం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో స్టేడియాన్ని రూ.కోటి 80లక్షల రూపాయలతో మన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయడంపట్ల ఆత్మకురు పట్టణ సిపిఎం కమిటీ సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం పార్టీ వివిధ రకాలుగా ఆందోళనలు ఉన్నతాధికారులకు, గత పాలకులకు ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చిన పట్టించుకున్న దాఖలాలు లేవు. పట్టణ యువకులు ఆటలాడుకునేదానికి సుదూర ప్రాంతానికి వెళ్తుండేవాళ్ళు. వాకర్సు వాకింగ్ చేసుకునే దానికి ఎంతో ఇబ్బందిగా ఉంటుంది. ఇప్పుడు మంత్రి రామనారాయణ రెడ్డి పట్టణానికి కోటి 80 లక్షల మంజూరు చేయడం పట్ల సిపిఎం పార్టీ పట్టణ కమిటీ హర్షాన్ని తెలుపుతూ మంత్రికి పట్టణ ప్రజల తరుపున, యువత తరపున అభినందనలు తెలుపుతోంది. పనులను వెంటనే ప్రారంభించి త్వరతగతిన పూర్తి పట్టణ ప్రజలకు అంకితం చేయాలని కోరుకుంటుంది.

# రేవంత్ బాయ్ చరిత్ర తెలుసుకో..

- విజయ్ సాయన్న నిజాలు చెప్పు
- బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు కర్నాటి ఆంజనేయ రెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంను బీజేపీ నిర్వహించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు కర్నాటి ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు 46 సంవత్సరాలకే బిజెపి జాతీయ పగ్గాలు చేపట్టడం బిజెపిలోనే సాధ్యమని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ యువ నేత 56 ఏళ్ల రాహుల్ గాంధీ కంటే ఎన్నో రెట్లు అధికంగా రాజకీయ అనుభవం ఉందని ఐదుసార్లు బీహార్ రాష్ట్రం నుండి ఎమ్మెల్యేగా ఎన్నిక అవ్వడమే కాకుండా క్యాబినెట్ మినిస్టర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడ సిపిఎం సిపిఐ మహాసభల్లో పాల్గొని బిజెపిని బ్రిటిష్ జనతా పార్టీగా అభివర్ణించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీని 1885లో బ్రిటిష్ అధికారి ఏవో హ్యూమన్ ప్రారంభించారని అనిబిసెంట్తో సహా ఇప్పటివరకు నలుగురు విదేశీయులు జాతీయ అధ్యక్షులుగా పనిచేశారన్నారు. కావున రేవంత్‌రెడ్డి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని ఆయన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మిగతా పార్టీలతో కుట్రలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేయడం తగదన్నారు. అలాగే వైయస్సార్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో అన్ని రంగాలలో స్కాములు జరిగాయని రాష్ట్రాన్ని స్కాముల పుట్టగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని నాడు తిరుమలలో లడ్డూల తయారీలో నకిలీ నెయ్యి వాడారని రాష్ట్రంలో అతిపెద్ద కుంభకోణంగా ఇది వెలుగు చూసిందని, అలాగే కుంభకోణం పరకామణి కుంభకోణం లిక్కర్ స్కాం ఇసుక మట్టి కుంభకోణాలు ఎలా ప్రతి రంగంలో కో కొల్లలు జరిగాయన్నారు. దీనిలో ప్రముఖ పాత్ర వహించిన మన జిల్లా వాసి విజయ సాయిరెడ్డిని సిట్ అధికారులు విచారణకు పిలిచారని ఆయన అన్ని నిజాలు చెప్పి జిల్లా పేరు ప్రతిష్టలను కాపాడాలని జిల్లా ప్రజల గౌరవ మర్యాదలను సైతం కాపాడాలని ఆయన కోరారు. అలాగే వైసిపి ఎమ్మెల్యేలు ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్ కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా ప్రతిపక్ష హోదా కోసం పాకులాడటం తగదని ప్రజల పక్షాన పోరాటాలు చేసి ప్రజాభిమానాన్ని పొందాలని హితవు పలికారు. ఆయన ప్రెస్ మీట్‌లకే పరిమితం కావడం తగదని రాజధాని అమరావతి విషయంలో కూటమి ప్రభుత్వం స్పష్టంగా ఉందని దానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చట్టం చేసిందని అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలను సర్వేగంగా నిర్మాణం చేస్తుందని అమరావతి అభివృద్ధిని ఆపడం ఎవరి తరం కాదన్నారు బిజెపి గతంలో పార్లమెంట్లో రెండు సీట్లు ఉన్నప్పటికీ ఎప్పుడూ వెనకడుగు వేయలేదని ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేసామన్నారు. కావున వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అసెంబ్లీకి పోకుండా జీతభత్యాలు పొందడం తగదని తమ పదవులకు రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవరా అని గెలవగలరా అని ఆయన ప్రశ్నించారు. గెలిపించిన ప్రజలకు జవాబుదారీతనంగా మెలగాలని ప్రజల పక్షాన పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని హితువు పలికారు కూటమి పాలన బాగుందని అనేదానికి నిదర్శనంగా జిల్లాలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారని చెప్పారు. అలాగే బిజెపి మూల సిద్ధాంతం ఏకాత్మత మానవతావాదాన్నీ ప్రవేశపెట్టి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 23, 24 తేదీలలో విజయవాడలో రాష్ట్రస్థాయి సమావేశాలను రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నామని పై సమావేశాన్ని విజయవంతానికి జిల్లాలోని ముఖ్య నాయకులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. పై సమావేశంలో బిజెపి ఓపిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకశిరి ఫణి రాజు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరకాల మోహన్ బాబు బిజెపి కార్యాలయ కార్యదర్శి కుప్పు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాం : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పని హక్కును కాలరాసే పద్ధతిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా వీబీజీ రాంజీ చట్టాన్ని చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో 3వ రోజు ఇంటింటి ప్రచారం సౌత్ మోపూర్ గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా సెక్రెటే రియేట్ సభ్యులు కామ్రేడ్ మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పథకం ప్రకారం పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కొత్తగా తెచ్చిన వీబీజీ రాంజీ చట్టంలో నిధులు తగ్గించి గ్రామీణ కార్మికులపై దాడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. దీనిలో భాగంగానే బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వచ్చారని ఇప్పుడు కొత్త చట్టంలో మార్పులు చేసి రాష్ట్రాలపై భారాలు మోపి చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేసేందుకు కుట్ర చేస్తున్నారని గ్రామీణ కార్మికులు దీనిని గుర్తించి పాత పద్ధతిలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మండల కమిటీ సభ్యులు పీ.మస్తానయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, అచ్చి అనంతయ్య, గుడి రవీంద్ర, బాలు ఆదిశేషయ్య, పేరత్తూరు నాగరాజు, ఆర్ శంకరయ్య, జడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేమన పద్యాల పోటీల్లోని విజేతలకు బహుమతులు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెల్లూరు పట్టణంలో జరిగిన యోగివేమన జయంతి కార్యక్రమంకు సంబంధించి వేమన భగవాన్ వేడుకల పురస్కరించుకొని నెల్లూరు పట్టణంలోని పలు విద్యాసంస్థలలో విద్యార్థుల చేత, వేమన పద్యాల పై వ్రాత పోటీలు జనవరి 10వ తేదీన నిర్వహించారు. గెలుపొందిన వారికి మంగళవారం బహుమతులు ఎలక్ట్రికల్ ఏడి ఎస్కే ఖాదర్ భాషా చేతుల మీదుగా నెల్లూరు హరనాథపురంలోని ప్రబోధ సత్సంగ కార్యాలయంలో అందజేశారు. మొదటి బహుమతి ఎస్వీఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి కే.లోకేష్ శంకర్ వరప్రసాద్ 3వేలు, రెండవ బహుమతి సింహపూరి హైస్కూల్ విద్యార్థిని ఏ.నాగలక్ష్మికి రూ.2,500, మూడవ బహుమతి జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థిని కే.రాజేశ్వరికి రూ.1500 నగదు, ముగ్గురికి ప్రశంసాపత్రం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో



త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ అద్యక్షుడు, సభ్యులు డి.సురమౌళి, కెవి రత్నం, నర్మద, పద్మజ లక్ష్మయ్య, రామయ్యలు పాల్గొన్నారు.

# కావలి మున్సిపల్ సిబ్బందికి క్రీడా పోటీలు



**కావలి, మేజర్‌న్యూస్ :** జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ ఆఫీసులో పనిచేసే సిబ్బందికి మూడు రోజులు పాటు క్రీడా పోటీలు నిర్వహించినట్లు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మంగళవారం తెలిపారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సిబ్బందికి క్రీడా పోటీలు క్యారమ్స్, చెస్ పోటీలను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. మూడు రోజులు పాటు మున్సిపల్ సిబ్బందికి క్రీడా పోటీలు జరగనున్నట్లు వివరించారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ సాధించిన వారికి బహుమతులు కూడా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ద్వారా గణతంత్ర దినోత్సవం రోజు అందించినట్లు తెలిపారు. కావలి మున్సిపల్ సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా ఉత్సాహంతో ఈ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ నగర్‌లో డస్ట్ బిన్‌ల పంపిణీ




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని సిద్ధార్థ నగర్ గ్రామంలో మంగళవారం తడి పొడి చెత్త వేసేందుకు అవసరమైన డస్ట్ బిన్నులను పంపిణీ చేశారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు డిప్యూటీ ఎంపీడీవో కొప్పోలు రామారావు మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డిల ఆధ్వర్యంలో ఈ డస్ట్ బిన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్తపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆ గ్రామం ఆరోగ్యం అంతగా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రతి ఇంటి నుండి తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి మీకు అందజేసిన డస్ట్ బిన్లలో వేయాలని తెలిపారు వాటిని పంచాయతీ సిబ్బంది తీసుకెళ్తారని తెలిపారు. ఆ విధంగా చేయడంతో గ్రామం పరిశుభ్రంగా ఉండటమే కాకుండా ప్రజలంతా ఆరోగ్య వంతంగా ఉంటారన్నారు. ఈ డస్ట్ బిన్‌లను ఈ గ్రామంలో సుమారు 100 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రెండు వంతున అందజేశారు. కావున గ్రామస్తులు గ్రామ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డస్ట్ బిన్లను ఉపయోగించి పరిశుభ్రతకు తోడ్పడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామ వాసులు తదితరులు ఉన్నారు.

# వీఎస్‌యూలో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వ విద్యాలయంలో 'సూర్య నేటి దినపత్రిక' నూతన సంవత్సర క్యాలెండర్‌ను వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. సమాజ వాస్తవాలను నిష్పాక్షికంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో సూర్య నేటి దినపత్రిక విశేష పాత్ర పోషిస్తోందని తెలిపారు. విద్య, విజ్ఞాన శాస్త్ర అంశాలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులు, నిరుద్యోగులకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందిస్తోందని కొనియాడారు. నూతన సంవత్సరంలో పత్రిక మరింత అభివృద్ధి చెంది పాఠకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పత్రిక ప్రతినిధి, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగర నియోజకవర్గంలో ప్రజా దర్బార్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగర నియోజకవర్గంలోని 8, 16, 46, 53 డివిజన్లలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్‌లో మొత్తం 297 అర్జీలు స్వీకరించబడాయి. వీటిలో ప్రధానంగా పింఛన్లు, గృహ స్థలాలు, రేషన్ (బియ్యం) కార్డులు, మున్సిపల్ పన్నులతోపాటు వీధికుక్కల సమస్యలు, దోమల నివారణ సమస్యలు, కాలువ వెడల్పులను చేసే క్రమంలో జేసీబీ లాంటి యంత్రాలతో కాకుండా పనివారితో పనులను చేయిస్తే అక్కడ వున్న ఇళ్లకు జరిగే నష్టం కొంత మేర తగ్గే అవకాశం వున్నది వినతులు కూడా ఉన్నాయి. అధికారులు ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు సచివాలయాల అదనపు కమిషనర్ హిమబిందు, వాసు బాబు, డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈఈ భాను ప్రతాప్ పాల్గొని ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి అర్జీలను పరిశీలించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రజా దర్బార్‌పై ప్రత్యేక సూచనల మేరకు ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, అర్హులైన వారికి వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుని, ప్రతి అర్జీపై నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు. ప్రజా దర్బార్ ద్వారా పాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని, ప్రజల సమస్యలను పారదర్శకంగా, బాధ్యతతో పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ ప్రజా దర్బార్‌కు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షి, టిడిపి నాయకులు బాబు, 16వ డివిజన్ ఇన్‌చార్జ్ సాయిరాం, 46వ డివిజన్ ఇన్‌చార్జ్‌లు అజయ్‌రెడ్డి, మహిధర్‌రెడ్డి, సత్యనారాయణ, 53వ డివిజన్ కార్పొరేటర్ సుజాత, ఏఈ వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద పొంద వచ్చు : కమిషనర్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశాల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు సచివాలయ వెల్ఫేర్, హెల్త్ సెక్రటరీలకు ఒకరోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నగర పాలక సంస్థ కమీషనర్ వైఓ నందన్ మాట్లాడుతూ.. ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం నందు ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధతతో అభ్యసించాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరుగా తీర్చిదిద్దాలంటే, అందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వారు వచ్చినప్పుడు వారికి అందించాలని స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరుగా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ తడి పొడి హానికర ప్లాస్టిక్ వేస్ట్, ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎంఎస్‌డబ్ల్యూ బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, ఎంఎస్‌డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతు జానీ, మునిసిపల్ హెల్త్ అధికారి డాక్టర్ ఎం.కనకాద్రి, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్‌గా డాక్టర్ ఎల్.వెంకటేశ్వర రావు, తిరుపతి రావు, జయమధురిమ పాల్గొని శిక్షణ ఇవ్వటం జరిగింది. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్‌పై శిక్షణ కార్యక్రమం




నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత అధ్యక్షతన జిల్లాలోని ప్రోగ్రాం అధికారులకు, వైద్యాధికారులకు 19, 20 తేదీలలో రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ.. జిల్లాలో 14వ సంవత్సరం పూర్తి అయి 15వ సంవత్సరం లోపు ఆడపిల్లలందరికీ క్యాన్సర్ వ్యాధి నివారణ వ్యాక్సిన్ ఇవ్వటం జరుగుతుందని, అందుకోసం గ్రామస్థాయిలో సర్వే నిర్వహించి అర్హులైన పిల్లలను గుర్తించాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక, అర్బన్ కేంద్రాలలో ఈ యొక్క వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రాథమిక అర్బన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాలలో క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ కొరకు అర్హులైన పిల్లలను ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు సర్వే నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని, క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ కార్యక్రమం మూడు నెలల పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రిలలో నిర్వహించడం జరుగుతుందని, విద్యాశాఖ, స్త్రీ శిశుసంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలు వారితో సమన్వయం చేసుకొని కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ, డిఐఓ డాక్టర్ ఉమామహేశ్వరి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బ్రిజిత, డాక్టర్ సునీల్ కుమార్ ఎన్‌సిడిపిఓ డాక్టర్ యశ్వంత్, ఎఫ్‌డిపి జిల్లానోడల్ ఆఫీసర్ డాక్టర్ అమరేంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అశోక్ తదితర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పన్ను బకాయి సకాలంలో చెల్లించండి : కమిషనర్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ మొండి బకాయిలను వసూలు చేసే కార్యక్రమంలో భాగంగా స్థానిక మద్రాస్ బస్టాండ్ ప్రాంతంలోని కుళాయి పన్ను బకాయిలు ఉన్న స్థానిక సూర్య హోటల్ యజమానిని ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి స్వయంగా మంగళవారం వెళ్లి కలిశారు. నగరవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులకు అవసరమైన మూలధనాన్ని ప్రజలు చెల్లించే పన్నుల నుంచే వినియోగించగలమని, నగరాభివృద్ధిలో బాధ్యతగా భావించి భాగస్వాములు కావాలని కమిషనర్ సూచించారు. హోటల్ అసెస్మెంట్ సంబంధించి సుమారుగా 8లక్షల రూపాయలు పన్ను బకాయిల విషయమై వారితో మాట్లాడి బకాయిలు చెల్లించమని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఏఈ శ్రీకాంత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు డివిజన్లలో పర్యటించిన కమిషనర్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు స్థానిక 13, 17వ డివిజన్లలోని మెడికవర్ హాస్పిటల్ వెనక ప్రాంతం, చింతారెడ్డిపాలెం ప్రాంతాల్లో అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. స్థానికంగా ఉన్న అపార్ట్మెంట్ల మధ్యలో డ్రైన్ కాలువల ద్వారా మురుగునీరు రోడ్లపై, సమీప ప్రాంతాల్లో ప్రవహిస్తుందన్న ఫిర్యాదు మేరకు డ్రైను కాలువల నిర్వహణ తీరును పరిశీలించారు. అన్ని డ్రైన్ కాలువలలో క్రమం తప్పకుండా పూడికతీత పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, సిల్ట్ వ్యర్థాలు రోడ్లపై నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అకస్మాత్‌గా తనిఖీలు నిర్వహించిన ఎంపీడీఓ



సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం మండలంలోని రామసాగరం స్వర్ణ గ్రామ సచివాలయంలో సైదాపురం మండల ఎంపీడీవో ఎంవి మోహన్‌రెడ్డి అకస్మాత్ తనిఖీలు చేయడం జరిగింది. సచివాలయం సిబ్బంది టైం టు టైం డ్యూటీకి వస్తున్నారా లేదా అని తనిఖీ చేయడం జరిగింది. అంతేకాకుండా యూనిఫైడ్ ఫ్యామిలీ బెనిఫిట్ సర్వే, సిటిజెన్, ఈ కేవైసీ సర్వే, ఇతర సర్వేల గురించి ఎంతవరకు పని చేశారన్న విషయాలపై చర్చించి మిగతా బ్యాలెన్స్ ఉన్నటువంటి వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఎంవి మోహన్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన సచివాలయంలోని రికార్డులు అన్నీ కూడా పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో ఎం వి మోహన్ రెడ్డి తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలపై సమీక్ష సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి, డిఇసి సభ్యులతో స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.విజయ్ కుమార్ ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ మీటింగ్‌ను నిర్వహించారు. నిర్వహించబోయే ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు, అలాగే 23.01.2026న జరుగబోయే ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు ప్రశాంతగా జరగడానికి వివిధ ప్రభుత్వ శాఖలు తీసుకోవలసిన చర్యలు గూర్చి చెప్తూ, 27.01.2026 నుండి ప్రారంభ మయ్యే వొకేషనల్ ప్రయోగ పరీక్షలు, 01.02.2026 నుండి ప్రారంభమయ్యే జనరల్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలు గత సంవత్సరం మాదిరిగానే అనగా గూడూరు డివిజన్ లేకుండా, కందుకూరు డివిజన్‌తో కలిసి ఉన్నట్లు నిర్వహించడం జరుగుతుంది. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని తెలిపారు. పరీక్షలు సజావుగా సాగేందుకు ఏపీ ఎస్పీడీసీఎల్ జిల్లా పోలీసు యంత్రాంగం, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షల నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. నెల్లూరు జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వర ప్రసాద రావు, డిఈసి సభ్యులు మధుబాబు, సికిందర్, మునిరాజా, ఆదినారాయణ జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక డీకే డబ్ల్యూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపల్స్‌లతో సమావేశం నిర్వహించి పరీక్షలు నిర్వహణకు తగు సూచనలు జారీ చేశారు.

## పిల్లలకు వస్తువులు వితరణ డీఎస్పీ దంపతులు



**కావలి, మేజర్‌న్యూస్ :** చిల్డ్రన్ హోమ్ ఫర్ గర్ల్స్ అనాథ ఆశ్రమంలో మంగళవారం కావలి డిఎస్పి శ్రీధర్ దంపతులు హాస్టల్లో ఉన్న చిన్నారులకు ఐదు మంచాలు 10 బెడ్ షీట్లు వితరణ చేశారు. అనంతరం పిల్లలకు పంపిణీ చేశారు. అనంతరం మధురపాడు మాజీ సర్పంచ్ రావులకు బాలకృష్ణ, జనేష్ నిత్యవసర పంపిణీ చేశారు అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ.. ఇలాంటి పేద పిల్లలకు ఆశ్రయమిచ్చి వసతి కల్పించుజన సంతోషంగా ఉందని వాటిలో పాలు పంపులు పొందుకోవడం నాకెంతో అదృష్టమని మరికొందరు ఈ ఆశ్రమానికి చేరుతున్న అందించేందుకు తోడ్పడు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మార్క్ దంపతులకు ఉన్నారు.

# అందరికీ ఇళ్లంటారు.. గిరిజనులను పట్టించుకోరు..

**▶ నిధులు రాక నిర్మాణాలు సాగక..**

**▶ గుడిసెలకే పరిమితం..**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏ ప్రభుత్వాలొచ్చినా అందరికి పక్కాగృహాలంటారు.. అడిగినవారికి కాదనం అంటుంటారు.. ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం అంటారు.. సకాలంలో బిల్లుల చెల్లింపు అంటారు.. అందరి స్వంతింటికల సాకారం చేస్తామంటుంటారు.. ఇవీ ప్రభుత్వాలు రంకెలేసి చెబుతుండేది, ప్రకటనలు చేస్తుండేది. కానీ ఆత్మకూరు మండలంలో పలు గ్రామాల్లో చూస్తుంటే గిరిజనులకు గతంలో పక్కాగృహాలు మంజూరుకాగా గతంలో గృహనిర్మాణాలు ప్రారంభించినా ప్రభుత్వం నుండి బిల్లులు రాక పనులు నిలిచిపోయాయి. అప్పట్లో గృహనిర్మాణాలు ప్రారంభించిన ఆ గిరిజనులు ప్రక్కనే తాటాకుపూరిగుడిసెలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. దాదాపు దశాబ్దం దాటినా ఆ బిల్లులు రాలేదు. పనులు ప్రారంభం కాలేదు. పునాదులు, గోడలకే పరిమితమై దర్శనమిస్తున్నాయి. ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అశ్వనీపురం గిరిజనకాలనీలో పొలాలమధ్య గిరిజనులు పలువురు దశాబ్దాలతరబడి జీవనం సాగిస్తున్నారు. తొలుత వారంతా తాటాకు గుడిసెల్లో జీవనం సాగిస్తుండేవారు. ఆ గిరిజనుల్లో 12మందికి 12సంవత్సరాల క్రితం పక్కాగృహాలు మంజూరు కాగా వారు నిర్మించుకున్నారు. పదేళ్ళ క్రితం మరో15మందికి పక్కాగృహాలు మంజూరుకాగా వారు నిర్మాణపనులు ప్రారంభించి తాత్కాలికంగా ప్రక్కనే తాటాకులతో పూరిగుడిసెలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. తీరా చూస్తే వారికి పునాదుల బిల్లులు మాత్రమే మంజూరై మిగతా బిల్లులు మంజూరుకానందున ఆ పునాదులు నేటికీ అలాగే ఉన్నాయి. ఆబిల్లుల సంగతి అడిగితే ఈ ప్రభుత్వంకు సంబంధం లేదంటున్నారు.



గిరిజనులకు ఎన్నెన్నో ప్రత్యేకనిధులు, పథకాలు అంటూ ప్రభుత్వాలు రంకెలేసి చెబుతుంటారు. ఆకాలనీలో సరైనరోడ్లు లేక, తాగునీటిని పొలాల్లోని బావులనుండి తెచ్చుకుంటుండగా రెండేళ్ళ క్రితం రోడ్లు నిర్మించి తాగునీటి వసతి కల్పించగా సైడు కాలువలను నిర్మించలేదు. మూడేళ్ళ క్రితం గిరిజనులకు చెందిన రెండు పూరిళ్ళు అగ్నికిఆహుతి కాగా ప్రభుత్వం నుండి ఎలాంటి సాయమందలేదని చెబుతున్నారు. ఆగిన గృహనిర్మాణాలకు బిల్లులు చెల్లిస్తే పూర్తిచేసుకుంటామని, లేదా నూతనంగా గృహాలు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. కాగా రాష్ట్ర విభజనతో గృహనిర్మాణాలకు సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అధికారులు చెబుతుంటారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19239గృహాలు పూర్తికాగా 3818గృహాలు వివిద దశల్లో ఉండేవని, 9242గృహాలు ప్రారంభంకాలేదని, 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిద కారణాలతోమూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైందని అప్పట్లో అధికారులు తెలిపారు. ఆత్మకూరు మండలంలో 150గృమాల నిలిచిపోగా 50లక్షల రూపాయలు బకాయిలుండేవని, ఆశ్వనీపురంలో 14ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయని తెలిపారు. వర్షకాలం తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని వారు తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు. మండలంలోని పమిడిపాడులో గిరిజనులు తాటాకుగుడిసెలకే పరిమితమయ్యారు. వారికి పక్కాగృహాలను కొందరికి మంజూరు చేయగా ప్రక్కనే ఉన్న జగనన్నకాలనీలోఅక్కడక్కడా మంజూరు చేశారు. తామందిరికీ ఒకే చోట మంజూరు చేయాలని వారు కోరుతుండేవారు. మండలంలోని దేపూరులో గిరిజనకాలనీలో పక్కాగృహాలను గతంలో తాము ప్రారంభించగా బిల్లులు చెల్లించలేదని, దాంతో నిర్మాణాలు నిలిచిపోయాయని తెలిపారు. ఆరేళ్ళుగా తాటాకుగుడిసెలకే పరిమితమాయ్యమని, మరో 15మందికి నూతనంగా పక్కాగృహాలు కావాలంటే అధికారులు నమోదు చేసుకున్నారే కానీ మంజూరు కాలేదని వారు చెబుతున్నారు.







# ఉపాధి హామీ, కార్మిక చట్టాలను పునరుద్ధించాలి




**కావలి, మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో విబిజి రాంజీ పేరుతో బిల్లు తీసుకొచ్చిందని ఇది ఉపాధి కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఈ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని చట్టాన్ని తిరిగి పునరుద్ధించాలని సిపిఐఎం జిల్లా సెక్రెటరీ సభ్యులు ఎం.మోహన్‌రావు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావలి సిపిఐఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో గోడ పత్రికను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని నిధుల కోత విధించి నీరుగార్చిందని చివరికి చట్టాన్ని రద్దుచేసి పథకం మార్పి వేసిందని 40శాతం రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు భరించాలని 60రోజులు హాలిడే ప్రకటించడం కనీస వేతనాలు అమలు చేయకపోవడం వలన ఉపాధి కార్మికులు తీవ్రంగా నష్టపోతారని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ అయినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీన్ని వ్యతిరేకించక పోవడం శోచనీయమని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీవిజీ రామ్ జీబీలను రద్దుచేసి ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధించాలని కోరారు. ఈ సమస్యపై సిపిఎం దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ ప్రచార కార్యక్రమంలో, ఆందోళనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అప్పటి వరకు ఈ ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, ఎస్.వెంకయ్య, మధుసూదన్ రావు, కృష్ణయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఏ1 వెహికల్ సర్వీస్ పాయింట్ ప్రాంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ 1 వెహికల్ సర్వీసింగ్ పాయింట్‌ను ఆత్మకూరు తెలుగుదేశం నేతలు మంగళవారం ప్రారంభించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ పక్కన పట్టణవాసి పఠాన్ అజ్గర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ1 వెహికల్, వాటర్ సర్వీసింగ్ పాయింట్‌ను నేడు ప్రారంభించారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మండల ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు గొట్టిగుండాల బుజ్జి రెడ్డి, వెంకటయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, జర్నలిస్టులు చిట్టమూరు. సుబ్బారెడ్డి, దీపోగు బాబు, ఖాసీం, బాదుల్లా, మహబూబ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాము నూతనంగా ఏర్పాటుచేసిన ఈ వాటర్ సర్వీసింగ్ పాయింట్ ప్రాణభానికి విచ్చేసిన తమ ఆత్మీయులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని తమ షాపు లో స్కూటర్లు, కార్లు ఇతర వాహనాలను అధునాతన పద్ధతిలో వాటర్ సర్వీసింగ్ చేసి వాహనాలను అందంగా సిద్ధం చేస్తామని వీటితో పాటు స్కూటర్ రిపేర్లు, పంచర్లు, బైక్ పాలిషింగ్, స్టిక్కరింగ్ తదితర సర్వీసులను చేస్తామని పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా నిర్వాహకులు పటాన్ అజ్గర్ తెలిపారు.

**ఉన్నతాధికారులు లేకుండా..**

# తూతూ మంత్రంగా ప్రజా దర్బార్

- 53, 54వ డివిజన్ల పరిధిలో ప్రభుత్వ బ్యాంకు వెంటనే ఏర్పాటు చేయాలి
- దోమలు స్వైర విహారం చేస్తున్నాయి..
- విష జ్వరాలు అనారోగ్యాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- తక్షణమే ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి : సీపీఎం నాయకులు డిమాండ్




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజకవర్గం 53వ డివిజన్ ప్రజా దర్బార్ కార్యక్రమం మంగళవారం వెంకటేశ్వరపురం నల్లకాలువ సచివాలయం వద్ద అత్యంత నామమాత్రంగా నిర్వహించారని సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు విమర్శించారు. 53వ డివిజన్ ప్రజా దర్బార్ కార్యక్రమం సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురం విజయ పాల డైరీ సెంటర్ నుండి ప్రజలతో ర్యాలీగా వెళ్లి ప్రజా దర్బార్ వద్ద ఉన్న అధికారులకు వివిధ రకాల సమస్యలపై సిపిఎం నాయకులు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, కత్తి పద్మలు మాట్లాడుతూ.. 53, 54వ డివిజన్ పరిధిలో ప్రభుత్వ బ్యాంకు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనేక రోజుల నుండి ప్రజలు ఈ సమస్యపై ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. బ్యాంకు ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, విష జ్వరాలు అనారోగ్యాల బారినపడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఇన్చార్జిగా పెట్టిన అధికారులు, నగరపాలక సంస్థ రెవెన్యూ ఉన్నతాధికారులు హాజరుకాకుండా కిందిస్థాయి అధికారులతో తూతూ మంత్రంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారని అన్నారు. తక్షణమే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు షేక్ షకీల, లక్ష్మీ, భార్గవి, బయన్న, మధు, మణి, నాగేశ్వరమ్మ, రాజేశ్వరి, సుశీలమ్మ, సుధామణి, అఖిల్, అజ్జు, సిద్ధు నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ మహోత్సవం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో మంగళవారం అమ్మవారి ఆత్మార్పణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత 108 మంది అమ్మవారి మహిళా భక్తులు కలశములతో అమ్మవారి దేవాలయం నుండి శివాలయం వరకు వెళ్లి అక్కడి నుంచి కలశాలతో నీటిని అమ్మవారిని పల్లకిలో ఊరేగించారు. ఆ కలశ జలములతో అమ్మవారికి పంచామృత అభిషేకం, లలితా హోమం, సహస్రనామ పారాయణం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం, తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. ఉభయకర్తలుగా ఆకులూరు. మధు-నీరజ, హేమంత్ కుమార్ - అనురాధ, రాజా సుబ్బారావు - సుజాతా, సురేంద్రబాబు. లక్ష్మీనారాయణ, సాయికుమార్, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు తన్నీరు సురేష్, రాచపూటి ధనుంజయరావు, ఇమ్మడిశెట్టి వీరప్రకాశం, పొట్టి సుధాకర్, పైడా కామేశ్వరరావు, సాయి, దేవాలయ వ్యవస్థాపక పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్ నేత్రదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం ఇందిరానగర్‌కి చెందిన మండల కిరణ్ కుమార్ (38) మంగళవారం తెల్లవారు జామున జయభారత్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. వీరి నేత్రాలను కావలి రెడ్‌క్రాస్ మాజీ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు ప్రేరణతో, తండ్రి మండల వెంకటేశ్వర్లు, సోదరులు మండల విక్రమ్, మండల కిషోర్‌ల అంగీకారంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు. కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ నేత్రాలను సేకరించారు. జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి కుటుంబసభ్యులకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఇది కావలి రెడ్‌క్రాస్ ద్వారా 164వ నేత్రదానమని కావలి రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగం తెలిపారు.

## మృతుని కుటుంబానికి 60వేల ఆర్థిక సాయం..

- కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం..
- టీడీపీ మండల కన్వీనర్ మధుసూదన్ రావు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని విరువూరు మారుతి నగర్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చల్లకొలుసు శ్రీనివాసులు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టీడీపీ మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు సూచించారు. ఈ సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు గ్రామంలోని మృతుడి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఖర్చుల నిమిత్తం టీడీపీ మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు 10వేల రూపాయలు ఉప సర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి 10వేలు, సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి 10వేలు, గద్దం హనుమాన్ రెడ్డి 10వేలు, మాలెం వంశీ రెడ్డి 10వేలు, మాలెం హజరత్ రెడ్డి 5వేలు, మట్ల వినోద్ యాదవ్ 5వేలు, వారి కుటుంబ సభ్యులకు మొత్తం 60వేల రూపాయలు అందజేశారు. శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా నిలబడుతుందని అన్నారు.

### ఆత్మకూరులో స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధికి

# ముందస్తుగా రూ.1.80 కోట్లు మంజూరు

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధి పనులపై నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ఇంజనీర్లు, ఆత్మకూరు మున్సిపల్ అధికారులు హాజరయ్యారు. ఆత్మకూరులో క్రీడా స్టేడియంకు ముందస్తుగా 1.8కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న భవనాలను పూర్తి చేయుటకు, క్రీడా ప్రాంగణం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు, గ్రౌండ్ లెవెలింగ్ మొదలైన అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. స్టేడియం లోపల క్రీడా భవనాలు, క్రికెట్, ఫుట్బాల్, వాలీబాల్ కోర్టుల ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు తయారుచేయాలని మంత్రి సూచించారు. అత్యాధునిక వసతి సౌకర్యాలు, క్రీడలకు అనువైన ఆహ్లాదకర వాతావరణం ఉండేటట్లు ఆత్మకూరు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేసేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. తొలివిడతగా మంజూరైన నిధులతో ప్రాధాన్యత క్రమంలో క్రీడా ప్రాంగణ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, మరిన్ని నిధులు మంజూరుకు కృషి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# విలేజ్ క్లినిక్ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన

**టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కందమూరు, గొల్ల కందుకూరు గ్రామలలో ఒక్కొక్క గ్రామానికి 36 లక్షల రూపాయల చొప్పున రెండు గ్రామాలకు 72 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ విలేజ్ క్లినిక్ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అదేవిధంగా నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వందలకోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయని తెలియజేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ మండలంలో 116 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మాటకు కట్టుబడివుండే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తోడుగా, అండగా ఉంటామని తెలియజేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధి జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, గుండ్లపాలెం పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, గొల్ల కందుకూరు గ్రామ సర్పంచ్ బెల్లంకొండ దొరసానమ్మ, గ్రామ సాగు నీటి సంఘ అధ్యక్షులు పొనకా శివారెడ్డి, కందమూరు టిడిపి నాయకులు చెరుకూరు చిన్న పెంచల నాయుడు, ఉప సర్పంచ్ మధు యాదవ్, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు చెరుకూరు సింహాద్రి, టిడిపి నాయకులు రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వడ్డెర్లకు రక్షణ కరువైంది..

**వడ్డెర వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్**




**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని వడ్డెర్లతోపాటు కులవృత్తిదారులకు సైతం రక్షణ లేకుండా పోయిందని ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజి దయాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలో మినీ బైపాస్ రోడ్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే బొమ్మ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయం నందు వడ్డెర వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చల్లా వెంకటయ్య అధ్యక్షతన వడ్డెర వృత్తి దారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు మొదట తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గుంజి దయాకర్ మాట్లాడుతూ.. పెత్తందారులు రోజువారీగా రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో వడ్డెర్లపై హత్యలు అత్యాచారాలు, అరాచకాలు సాగిస్తూనే ఉన్నారని.. వృత్తిదారుల ఓట్లతో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చి వారిపైనే దాడులు చేస్తున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జరుగుతున్న దురదృష్టకర చర్యలు అరికట్టడానికి వడ్డెర్ల కు సామాజిక రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజల పక్షాన మాట్లాడే అప్పలరాజు లాంటి ప్రజాస్వామ్యవాదులపై పాలకులు పీడి యాక్ట్ కేసులను నమోదు చేయించి జైలుకు పంపుతూ పోలీసులను లైసెన్స్ గుండాలుగా తయారు చేస్తున్నారని, రాష్ట్రంలో పూర్తిగా లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని విమర్శించారు. నెల్లూరు జిల్లాలో పెత్తనదారుడైన చిట్టమూరు జగదీశ్వర్ రెడ్డి 'కామానికి' వడ్డెర వృత్తిదారుల కుటుంబానికి చెందిన మల్లి జ్యోతి బలై, న్యాయం కోసం గత 40 రోజుల నుండి 'దీక్ష' చేస్తుంటే వడ్డెర మహిళ అయినందు వల్లనే కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదని, అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నారని ఆయన విమర్శించారు. కూటమి పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలల పూర్తవుతున్నప్పటికీ వడ్డెర్లకు, వడ్డెర వృత్తిదారులకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మాత్రం విఫలమైందని, అప్పులు చేయడంలో మాత్రం ముందుందని పేర్కొన్నారు. కూటమి సర్కార్ ఇప్పటి వరకు రూ.2.51లక్షల కోట్లు అప్పులు చేసిందని దుయ్యపడ్డారు. రాష్ట్రకమిటీ అనేక అంశాలను చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించింది ఫిబ్రవరి 3న వడ్డెర్ల, వడ్డెర వృత్తిదారుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించాలని, రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టాలని, సంఘ సభ్యత్వం చేర్పించి, సంఘాన్ని బలోపేతం చేసే విధంగా కృషి జరగాలని నిర్ణయించింది పై కార్యక్రమాలకు వడ్డర్లను, వడ్డెర వృత్తిదారులను అధిక సంఖ్యలో సమీకరించాలని సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జరిపిటి మోహన్, బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు గండికోట శంకర్, కోటకొండ వెంకటేష్, మల్లి నాగర్జున, ఈ.రమణ, బత్తల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.4.85లక్షలు విరాళం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలం పెంచలకోన క్షేత్రంలోని శ్రీవారి నిత్యాన్నదాన పథకంకు తిరుపతి పట్టణానికి చెందిన ముచ్చుమారి నాగేశ్వర్‌రెడ్డి ఆయన సతీమణి కృపావతి తనయుడు ముచ్చుమారి మౌళేంద్ర పేరుమీద నిత్యాన్నదాన పథకంకు విరాళం అందించారు. ఈ మేరకు మంగళవారం పెంచలకోనలోని దేవస్థానం కార్యాలయంలో స్వామివారి నిత్యఅన్నదాన పథకంకు రూ.4,85,060లు నగదును విరాళంగా అందజేశారని దేవస్థానం ఉపకమీషనర్ అండ్ కార్యనిర్వహణాధికారి పొరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో వారికి ఆలయం మర్యాదలతో శ్రీవార్ల దర్శనం అనంతరం స్వామవారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగిందని దేవస్థానం ఉపకమీషనర్ అండ్ కార్యనిర్వ హణాధికారి పొరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీనివాస కల్యాణోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీ సమీపంలో వెలసి ఉన్న శ్రీసంతానలక్ష్మి ఆలయ ఆవరణలో మంగళవారం శ్రీదేవిభూదేవి సమేత శ్రీశ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కల్యాణ మూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేష అలంకరణలు చేపట్టారు. అనంతరం స్వామివార్లను కల్యాణ వేదికపై ఆసీనులు చేసి పండితుల మంత్రోచ్చరణల నడుమ కల్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేం దుకు భక్తులు భారీసంఖ్యలో తరలివచ్చారు. కల్యాణం అనంతరం స్వామివారికి కాయాకర్పూరం అందజేసి తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అమ్మవారి కాత్యాయని వ్రతం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్ట లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం శ్రీ అమ్మవారికి అనివెట్టి మండపం నందు ప్రత్యేకంగా ప్రత్యేకపూల అలంకారం చేసి కాత్యాయని వ్రతం చేయుట జరిగింది. స్త్రీలు సౌభాగ్యం కొరకు, ఆయురారోగ్యాల కొరకు, అన్యోన్య దాంపత్యం కొకు ఈ యొక్క కాత్యాయని వ్రతయను చేయవచ్చునని పండితులు తెలిపారు. ఈ వ్రతంను ఆచరించిన యెడల ఉత్తమమైన ఫలితాలు లభించును. పై కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించుట జరిగింది. పై కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో జరిగిగాయి.

## అమ్మవారి ఆభరణాలు తనిఖీ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం ఆభరణాలు తనిఖీ అధికారి సైదమ్మ బాయమ్మ, అమ్మవారి బంగారు, వెండి ఆభరణాలు తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ, ఛైర్మన్ ఒట్టూరు సురేంద్ర యాదవ్, ట్రస్టుబోర్డు సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.